సాక్షి చిత్తూరు

బుధవారం । 16 । ఆగస్టు । 2023



సారే జహాసె అచ్ఛా

స్వాతంత్య్ర దిన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తిని చాటాయి.

- 8లో



మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లా కేంద్రంలో స్వాతంత్య్ర వేడుకలు అంబరాన్నంటాయి.

- 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	36	26
తిరుపతి	37	26
తిరుమల	32	22
గూడూరు	38	28
నగరి	37	26

న్యూస్‌రీల్

రూ.2 వేల కోట్ల రుణాలే లక్ష్యం



జెండా వందనం చేస్తున్న రెడ్డెమ్మ

చిత్తూరు అగ్రికల్చర్ : డీసీసీబీ ద్వారా ఈ ఏడాది రూ.2వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చైర్‌పర్సన్ రెడ్డెమ్మ తెలిపారు. జిల్లా కేంద్రం డీసీసీబీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆమె జెండా ఎగుర వేసి వందన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈఏడాది బ్యాంకు ద్వారా రూ.1000 కోట్ల డిపాజిట్ సేకరణ, రూ.2000 కోట్ల మేరకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులకు విరివిగా పంట రుణాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు సీఈఓ మనోహర్‌గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐ విద్యార్థుల ప్రతిభ




కావ్య, ధనుష్‌వేలు

శాంతిపురం: తమ ఐటీఐ విద్యార్థులు జిల్లాలోనే ఉత్తమ ఫలితాలను సాధించారని ప్రిన్సిపల్ జి.నగేష్ తెలిపారు. మంగళవారం విడుదలైన ఏఐటీటీ–2023 ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మొత్తం 236 మంది విద్యార్థులు 80 శాతానికి పైగా మార్కులు సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో డ్రాఫ్ట్‌మెన్ సివిల్ విద్యార్థిని ఆర్.కావ్య 1200 మార్కులకుగాను 1,153, మొదటి సంవత్సర ఫలితాల్లో డీజిల్ మెకానిక్ విద్యార్థి ఎస్.ధనుష్‌వేలు 600 మార్కులకు గాను 579 మార్కులు పొందారని చెప్పారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

పాఠశాలకు రూ.4.9 లక్షల సామగ్రి



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, దాతలు

కుప్పంరూరల్: 'ఊరు చాలా ఇచ్చింది..కొంతైనా తిరిగి ఇచ్చేయాలి..లేదంటే లావయిపోతాం..'' అంటూ ఒక చిత్రంలో హీరో అంటాడు. ఆవిధంగా తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో రూ.4.9 లక్షల విలువ చేసే సామగ్రిని పాఠశాలకు ఇచ్చి దాత జయశ్రీ ఆదర్శంగా నిలిచారు. కుప్పం పట్టణంలోని పారిశ్రామిక వేత్త అశ్వర్థ నారాయణశెట్టి కుమార్తె జయశ్రీ 1962–64 మధ్య పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించారు. వివాహమైన అనంతరం భర్త కృష్ణమూర్తితో బెంగళూరులో స్థిరపడ్డారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలని స్వాతంత్య్ర దినోత్సవం రోజున రూ.4.9 లక్షల విలువజేసే టేబుళ్లు, డెస్కులు, క్రీడా సామగ్రి తదితరాలను అందజేశారు. మంగళవారం ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం వెంకటేష్‌బాబుకు వీటిని అందజేశారు.

డీ ఫార్మసీలో ప్రవేశానికి దరఖాస్తులు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో రెండేళ్ల డీ ఫార్మసీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డీ ఫార్మసీలో 66సీట్లు ఉన్నాయని, ఏడాదికి రూ.4,700 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించిన విద్యార్థులకు ఫీజు మినహాయింపు ఇవ్వడమే కాకుండా ఏటా రూ.20 వేల స్కాలర్‌షిప్ లభిస్తుందని వెల్లడించారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన వారు, సీబీఎస్‌సీ, ఐసీఎస్‌సీ సిలబస్, రాష్ట్ర, కేంద్ర ఓపెన్ స్కూల్స్‌లో 12వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సుకు అర్హులని వివరించారు. పది, ఇంటర్ మార్కుల జాబితా, టీసీ, స్టడీ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఈ నెల 19వ తేదీలోపు ''ఏపీఎస్‌బీటీఈటీ.ఇన్/పీహెచ్‌ఏఆర్ఎంఏసీవై వెబ్‌సైట్ ద్వారా రూ.400 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 99667 61446, 99088 57585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



కుప్పం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్



పూతలపట్టు: జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



పలమనేరులో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పతాక స్థాయిలో ప్రగతి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే శ్రీనివాసులు, కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్య్ర దిన వేడుకలు మంగళవారం సుమనోహరంగా సాగాయి. నవరత్నాలు పొదిగిన సంక్షేమ రథ చక్రాలు కదం తొక్కి కనువిందు చేశాయి. జన సంక్షేమమే అజెండా అంటూ గళమెత్తాయి. జయహో జన భారతం అంటూ నినదించాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్ జాతీయ పతాకం ఎగురవేసి అభివృద్ధి పతాక సందేశమిచ్చారు.



- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా స్వాతంత్య్ర దిన వేడుకలు
- సగర్వంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- స్వాతంత్య్రసమరయోధుడు టీసీ రాజన్‌కు సన్మానం
- దేశానికే ఆదర్శంగా సీఎం జగనన్న పథకాలు
- స్వాతంత్య్రదిన వేడుకల్లో ఇంచార్జి మంత్రి ఉషశ్రీ చరణ్

చిత్తూరు కలెక్టరేట్ : సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాలై ప్రగతి బాటన పరుగులెడుతోందని, మన కీర్తిపతాకను దేశ వ్యాప్తంగా రెపరెపలాడిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం 77వ స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సందేశమిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్య్రమని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు టీసీ రాజన్‌ను సత్కరించారు. కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా జడ్జి భీమారావు, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్వో రాజశేఖర్, ఈడిగ కార్పొరేషన్ చైర్మన్ శాంతి, ఏఎస్పీలు నాగేశ్వరరావు, సుధాకర్ రావు, శ్రీలక్ష్మి, జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీవో రేణుక, కలెక్టర్ కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమరయోధుడు టీసీ రాజన్‌కు సత్కారం





భారతమాతకు జేజేలు : ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ఇన్‌చార్జి మంత్రి ప్రసంగంలో ముఖ్యాంశాలు



స్త్రీ నిధి రుణాల మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న మంత్రి, కలెక్టర్

- ఫ్యామిలీ డాక్టర్‌లో 32 మండలాల్లో ప్రతి గడపకు వైద్య సేవలందిస్తున్నాం.
- జగనన్న అమ్మఒడిలో 2022–23లో జిల్లాలో 1,53,345 మంది తల్లుల ఖాతాలకు రూ.229 కోట్లు జమ చేశాం.
- నాడు–నేడులో రూ.450 కోట్లతో చేపట్టిన రెండవ దశ పనులు పురోగతిలో ఉన్నాయి.
- ఆసరా కింద 46,873 మందికి రూ.25 కోట్లు ఖర్చు చేశాం.
- రూసా పథకంలో రూ.14 కోట్లతో ద్రవిడ వర్సిటీలో నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్వేటినగరం డిగ్రీ కళాశాలకు రూ.1.40 కోట్లు, నగరి డిగ్రీ కళాశాలకు రూ.30 లక్షలు, చిత్తూరు పీవీకేఎన్ కళాశాలకు రూ.3.40 కోట్లు మంజూరు చేశాం.
- రైతు భరోసా పథకం కింద 2,27,010 మంది రైతులకు రూ.125 కోట్లు, పీఎం కిసాన్‌లో 2,26,960 మందికి రూ.45 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఖరీఫ్ 2022 గాను 49,298 మంది రైతుల ఖాతాలకు రూ.10 కోట్లు జమ చేశాం.
- గృహ నిర్మాణాల ప్రగతిలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది.
- జగనన్న పాల వెల్లువలో భాగంగా చిత్తూరు డెయిరీని అమూల్ పునః ప్రారంభించేలా సీఎం శంకుస్థాపన చేశారు.
- జిల్లాలో 328 సచివాలయ భవనాలు, 311 ఆర్‌బీకే భవనాలు, వైఎస్సార్ గ్రామీణ వైద్య శాల భవనాలు 130 భవనాలు పూర్తి చేశాం.
- గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన 2801 పనులకు రూ.89 కోట్లును ప్రభుత్వం మంజూరు చేసింది. జగనన్న సురక్ష క్యాంపుల్లో జిల్లాలో 2,44,,088 ధ్రువపత్రాలను అందించాం.



మొదటి బహుమతి పొందిన వ్యవసాయశాఖ శకటం



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి భీమారావు

సమష్టి సహకారంతో అభివృద్ధి



హైటీ కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్

చిత్తూరు కలెక్టరేట్ : వివిధ శాఖల సమష్టి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుదామని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హైటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, మేయర్ అముద, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, డీఆర్వో రాజశేఖర్, జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ట్రాన్స్‌కో ఉద్యోగులకు శుభవార్త

చిత్తూరు కార్పొరేషన్: ట్రాన్స్‌కో ఉద్యోగులకు ప్రభుత్వం స్వాతంత్య్రం దినోత్సవం సందర్భంగా శుభవార్త చెప్పింది. వారి జీతాలను 35 శాతం పెంచుతూ ఇంధనశాఖ కార్యదర్శి విజయానంద ఉత్తర్వులు విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 1600 మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. స్కిల్డ్ ఉద్యోగులకు ప్రస్తుతం రూ.20,598, అన్‌స్కిల్డ్ ఉద్యోగులకు రూ.16,473 గ్రాస్ ఇస్తున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు స్కిల్డ్ ఉద్యోగులైన కంప్యూటర్ ఆపరేటర్లు, షిఫ్టు ఆపరేటర్లు రూ.7,355 జీతం పెంచారు. అన్‌స్కిల్డ్ ఉద్యోగులైన అటెండర్లు, వాచ్‌మెన్లకు రూ.5,845 జీతం పెంచారు. ఈ లెక్కన స్కిల్డ్ ఉద్యోగులకు రూ.27,953, అన్‌స్కిల్డ్ ఉద్యోగులకు రూ.22,318 లెక్కన జీతాలు ఇవ్వనున్నారు.

మహిళా వర్సిటీలో ఎర్త్‌క్లైమెట్ హబ్



హబ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ బార్ట్‌ఫిషర్, వీసీ భారతి

తిరుపతి సిటీ : శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని సావేరీ అతిథి గృహంలో మంగళవారం ప్లానెట్ ఎర్త్‌క్లైమెట్ హబ్ ప్రారంభించారు. వాషింగ్టన్‌కు చెందిన డాక్టర్ బార్ట్ ఫిషర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ సోలార్ మిషన్, వాటర్ మిషన్ వాతావరణ పరిరక్షణలో కీలకమన్నారు. దేశంలో తొలి క్లైమెట్ హబ్ ఇక్కడ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని, ఎస్వీయూ మాజీ వీసీ ఆర్.రామమూర్తి పాల్గొన్నారు

స్విమ్స్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జేఈఓ సదాభార్గవి

తిరుపతి తుడా : తిరుపతి స్విమ్స్‌లో రూ.150 కోట్లు వెచ్చించి సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మించినట్లు టీటీడీ జేఈఓ, ఆస్పత్రి డైరెక్టర్ సదాభార్గవి తెలిపారు. మంగళవారం స్విమ్స్‌లో ఘనంగా స్వాతంత్య్రదినోత్సవం నిర్వహించారు. పతాకావిష్కరణ అనంతనం ఆమె మాట్లాడుతూ ఆస్పత్రిలో పాత భవనాల పునరుద్ధరణకు రూ.300 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. దేశంలోనే అత్యున్నతంగా స్విమ్స్‌ను తీర్చిదిద్దేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామన్నారు. వైద్యులు మరింత ఉన్నతంగా సేవలందించి సహకరించాలని సూచించారు. ఉద్యోగోన్నతులు పొందిన అధ్యాపకులకు త్వరలోనే ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నట్లు వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శరణ్ వి సింగ్, అల్లాడి మోహన్, అపర్ణా బిట్ల, రామ్, మాధవి, సుధారాణి పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల అధికంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు శిలాతోరణం వరకు బారులు తీరారు. ఆదివారం అర్ధరాత్రి వరకు 74,617 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 32,752 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ. 5.67 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది.

క్లుప్తంగా

జగనన్న లేఅవుట్‌లో సర్వే రాళ్లు పెరికివేత


సంఘటన స్థలంలో పడి ఉన్న మద్యం బాటిళ్లు

రొంపిచెర్ల: రొంపిచెర్ల పంచాయతీలోని జగనన్న లేఅవుట్‌లో సర్వే రాళ్లను గుర్తు తెలియని వ్యక్తులు పెరికి వేసినట్లు సర్పంచ్ ఇబ్రహీంఖాన్ మంగళవారం తెలిపారు. డంపింగ్ యార్డు సమీపంలో జగనన్న లేఅవుట్ కోసం ప్రభుత్వం 9 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ భూమిని వారం రోజులుగా చదును చేసి సర్వే రాళ్లు నాటుతున్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి వీటిని పెరిగి వేసినట్లు మంగళ వారం వెలుగులోకి వచ్చింది. దీనిపై తహసీల్దార్ అమరనాథ్‌కు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ చెప్పారు. టీడీపీ వర్గీయులే ఉద్దేశపూర్వకంగా ఇలా చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

కరెంటు స్తంభం పైనుంచి పడి షిఫ్ట్ ఆపరేటర్ మృతి


విజయ్(ఫైల్)

సదుం: విద్యుత్ షాక్‌తో యువకుడు స్తంభం పైనుంచి పడి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు..బూరగమంద సబ్ స్టేషన్‌లో డ్యూటీ షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న విజయ్(34) గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఎల్‌సీ తీసుకుని కరెంటు స్తంభం ఎక్కాడు. అయితే విద్యుత్ షాక్‌కు గురై పైనుంచి కింద పడ్డాడు. స్థానిక సీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో తిరుపతికి తరలించగా, అక్కడ మృతి చెందాడు. మృతునికి భార్య ఉన్నారు.

ఉత్తమ సేవకు సత్కారం

జిల్లా కేంద్రం చిత్తూరులో స్వాతంత్య్ర దిన వేడుకలు మంగళవారం అంబరాన్నంటాయి. పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ప్రశంసాపత్రాలను అందజేశారు.

– చిత్తూరు కలెక్టరేట్


అరుణ చిత్తూరు కమిషనర్


రాధమ్మ, మెప్మా పీడీ


ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ


మంత్రి ఉషశ్రీ చరణ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్‌డీఏ పీడీ తులసి


పద్మనాభన్ హౌసింగ్ పీడీ | రాజ్యలక్ష్మి డీడీ సోషల్ వెల్ఫేర్ | గంగాభవాని డ్వామా పీడీ | బాబు, తహసీల్దార్, పాలసముద్రం | సీతారాం, తహసీల్దార్, పుంగనూరు | శ్రీలక్ష్మి, ఎస్‌ఈబీ, ఏఎస్పీ | నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ | శ్రీనివాసరెడ్డి, ఎస్‌బీ, డీఎస్పీ | రఘువీర్ విష్ణు, ఎస్సీ,ఎస్టీసెల్ డీఎస్పీ | షణ్ముగరాం, డీపీఆర్‌సీ, చిత్తూరు


అరుణ, ఎంపీడీఓ, నింద్ర | శ్రీదేవి, ఎంపీడీఓ, జీడీ నెల్లూరు | పద్మనాభపిళ్లై, ఈఈ, ఎస్‌పీడీసీఎల్ | హరికృష్ణ, ఏఎస్‌ఐ, చిత్తూరు | లక్ష్మి, ఏఎస్‌ఐ, ఐరాల | నాగేంద్ర, హెచ్‌సీ, చిత్తూరు | విశ్వనాథరెడ్డి, సీఐ, చిత్తూరు-1టౌన్ | గంగిరెడ్డి, సీఐ, చిత్తూరు తాలూకా | రవిశంకర్‌రెడ్డి, సీఐ, చిత్తూరు వెస్ట్ | భాస్కర్, సీఐ, చిత్తూరు క్రైం


శ్రీధర్, సీఐ, కుప్పం | సురేష్, సీఐ, నగరి | శ్రీవాసంతి, సీఐ, నగరి | రాజశేఖర్, సీఐ, నగరి | ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ, చిత్తూరు తాలూకా | ఉమామహేశ్వరరావు, ఎస్‌ఐ, చిత్తూరు క్రైం | ప్రసాద్, ఎస్‌ఐ, పాలసముద్రం | లక్ష్మీకాంత్, ఎస్‌ఐ, గుడిపల్లి | కరీమున్నీసా, ఎస్‌ఐ, దిశ చిత్తూరు | పుష్పగిరినాయక్, డీఈ, చిత్తూరు


సి.గోపి, సీఎంఎం, చిత్తూరు | పి.వెంకటప్రసాద్, ఎంఈ, చిత్తూరు | డి.ఆదాము, జూ.అసిస్టెంట్, చిత్తూరు | మంజునాథ్, ఎస్‌ఐ, ఏఆర్, చిత్తూరు | చంద్రశేఖర్, డీవైఈఓ, చిత్తూరు | ప్రకాష్, ఓఎస్, డీఈఓ ఆఫీస్ | సోహెల్ అబ్బాస్, ఓఎస్, విభిన్నప్రతిభావంతుల శాఖ | అగస్టీన్, జూ.అ.సమాచార శాఖ | రెడ్డిశంకర్, ఆరోగ్యశ్రీ, ఆ.అసోసియేట్

మురిసిన మువ్వన్నెల జెండా


అవార్డులు అందుకున్న ట్రాన్స్‌కో అర్బన్ ఉద్యోగులు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసుల జెండాను ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులకు జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపికలను అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్లు ధనంజయరెడ్డి, రమ్య, పీఆర్ ఎస్‌ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శంకర్‌బాబు, పీఆర్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, పీఐయూ ఈఈ రమణయ్య, డీఎల్‌డీఓ రవికుమార్, జెడ్పీటీసీ సభ్యులు బాబు, అన్నా, భారతి తదితరులు పాల్గొన్నారు.

- జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎసీఎఫ్ శివరాంప్రసాద్, సామాజిక వన విభాగం డీఎఫ్‌ఓ సోమశేఖర్, ఎఫ్‌ఆర్వోలు బాలకృష్ణారెడ్డి, థామస్, సిబ్బంది పాల్గొన్నారు.
- జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. సబ్‌రిజిస్ట్రార్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.
- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి శర్మ జాతీయ పతాకం ఎగురవేశారు.
- ట్రాన్స్‌కో చిత్తూరు అర్బన్ ఈఈ కార్యాలయంలో ఈఈ పద్మనాభపిళ్లై జెండా వందనం చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. కొంగారెడ్డిపల్లె ఏఈ మహబూబ్‌బాషా, రూరల్ ఇంచార్జి ఏఈ లోకేష్‌రెడ్డితో పాటు కలిపి మొత్తం 49మందికి అవార్డులను అందజేశారు. చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయంలో ఏఈలు రామిరెడ్డి, గుర్రప్ప, చలపతి, భాగ్యలక్ష్మితో పాటు మొత్తం 70 మంది సిబ్బందికి అవార్డులను ఈఈ హరి అందజేశారు.

చెక్‌డ్యామ్‌లో పడి ఇద్దరు యువకుల దుర్మరణం

- మృతులు తమిళనాడు వాసులు

కుప్పం రూరల్: కనకనాశమ్మ దేవాలయం వద్ద చెక్‌డ్యామ్‌లో పడి ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం.. తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్‌కు చెందిన రెండు కుటుంబాలు ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులోని కనకనాశమ్మ దేవాలయానికి దర్శనం కోసం వచ్చాయి. దర్శనానికి ముందు ఆలయం వద్ద ఉన్న చెక్‌డ్యామ్‌లో పుణ్యస్నానాలు ఆచరించడం ఇక్కడ ఆనవాయితీ. రెండు కుటుంబాల వ్యక్తులు చెక్‌డ్యామ్‌లో స్నానానికి దిగారు. వీరిలో జీవా (27), మనోకిరణ్ (19) నీటి లోతుకు వెళ్లి, ఈత రాక మునిగిపోయారు. కుటుంబ సభ్యులు, స్థానికులు వారిని కాపాడేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. స్థానికులు ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు.. సమాచారం అందుకున్న కుప్పం పోలీసులు మృతదేహాలను తమిళనాడు రాష్ట్రం వాణియంబాడి ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కళ్లముందే ఇద్దరూ మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఎర్రకోటలో పలమనేరు టెర్రకోట కళాకారులు


స్వాతంత్య్ర వేడుకల్లో కళాకారులు కుమ్మరి ఎల్లప్ప, మురళమ్మ దంపతులు

పలమనేరు: పట్టణానికి చెందిన టెర్రకోట హస్త కళాకారులు మంగళవారం ఢిల్లీలోని ఎర్రకోటలో నిర్వహించిన స్వాతంత్య్ర సంబరాల్లో పాల్గొన్నారు. స్థానిక గంటావూరుకు చెందిన టెర్రకోట కళాకారులు కుమ్మరి ఎల్లప్ప, మురళమ్మ దంపతులకు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనాలంటూ ఆహ్వానం అందడం విదితమే. ఈ ఉత్సవాల్లో ఇతర దేశాల ప్రత్యేక ఆహ్వానితులు, విదేశీ రాయబారుల మధ్య ఆసీనులై వీక్షించే గౌరవం దక్కడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు 'సాక్షి'కి తెలిపారు.

అనుమానాస్పదంగా కార్మికుడి మృతి

నాయుడుపేటటౌన్ : పట్టణంలోని బైపాస్ వద్ద ధాన్యం బ్రోకర్ ఆఫీసులో ఓ కార్మికుడు అనుమానాస్పదంగా మంగళవారం మృతి చెందాడు. వివరాలు.. బీహార్‌కు చెందిన కొంతమంది లారీల్లో ధాన్యం లోడింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రాత్రి బ్రోకర్ ఆఫీసులోనే నిద్రిస్తుంటారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ప్రమోద్ సాహన్(28) అనే వ్యక్తి అచేతనంగా పడి ఉన్నాడు. స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

వైభవం..అమావాస్య ఉత్సవం


పురవీధుల్లో స్వామి,అమ్మవార్ల ఊరేగింపు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య ఉత్సవం వైభవంగా జరిగింది. తొలుత ఆలయ అలంకార మండపంలో శ్రీగంగాదేవి, జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులకు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. తదుపరి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ స్వామి, అమ్మవార్లను చప్పరాలపై అధిష్టింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సారే జహాసే అచ్ఛా..


రెండవ బహుమతి పొందిన డ్వామా శాఖ శకటం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం స్వాతంత్య్ర దిన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తిని చాటాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అద్దం పట్టేలా శకటాల ప్రదర్శన సాగింది. చిరుధాన్యాల పంట, డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత పంటల బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ సాగిన వ్యవసాయ శాఖ శకటానికి మొదటి బహుమతి, ఉపాధి హామీ, జల్‌శక్తి అభియాన్ వంటి సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ప్రదర్శించిన జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) శకటాని రెండవ బహుమతి, జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని వివరించే పంచాయత్ రాజ్ శాఖ శకటానికి మూడవ బహుమతి లభించింది. ఆ శకటాలను ప్రదర్శించిన ఆయా శాఖల జిల్లా అధికారుల బృందానికి ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ షణ్మోహన్ బహుమతులను అందజేశారు. స్వాతంత్య్ర స్ఫూర్తిని నింపేలా నృత్య ప్రదర్శనలు చేసిన వివిధ పాఠశాలల విద్యార్థులందను అభినందిస్తూ మెమెంటోలు అందజేశారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నగదు రహిత ఆధారిత చెల్లింపుల కార్యక్రమం బ్యానర్‌ను మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలో 47,109 మంది లబ్ధిదారులకు రూ. 54,937.92 లక్షల బ్యాంకు లింకేజీ, శ్రీనిధి మెగా చెక్కును అందజేశారు. విభిన్నప్రతిభావంతుల శాఖ పరిధిలో 23 మందికి రూ.1.24 లక్షల విలువ చేసే వివిధ పరికరాలను అందజేశారు. జేసీ శ్రీనివాసులు, డీఆర్వో రాజశేఖర్, డీఆర్‌డీఏ పీడీ తులసి, జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ శ్రీనివాస్, జిల్లా సమాచారశాఖ డీడీ పద్మజ, నగరపాలక కమిషనర్ అరుణ, డీపీవో లక్ష్మీ, పశుసంవర్ధకశాఖ జేడీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


మూడవ బహుమతి అందుకుంటున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డీపీఓ లక్ష్మీ


రెండవ బహుమతి అందుకుంటున్న డ్వామా పీడీ


మొదటి బహుమతి స్వీకరిస్తున్న వ్యవసాయశాఖాధికారి మురళీకృష్ణ